# <u>మాల్దీవ్స్ పై మీడియా ప్రకటన</u>

అక్టోబర్ 19, 2013

ఈ రోజు అంటే అక్టోబర్ 19 , 2013 న రాజ్యాంగ పరంగా నిర్ణయించిన విధముగా జరగవలసిన మాల్దీవ్స్ రాష్ట్రపతి ఎన్నికల తిరుగు మొదటి రౌండ్ ఎన్నికలు జరగక పోవటం మరియు ఎలెక్షన్ కమిషన్ ను ఎన్నికలు నిర్వహించ నీయకుండ చేయటం భారత్ ను తీవ్రంగా నిరాశకు గురి చేసింది.

భారత్ మరియు అంతర్జాతీయ దేశాలు మాల్దీవ్స్ లో జరుగుతున్న సంఘటనలను ఎప్పటికప్పుడు గమనిస్తూనే వున్నవి మరియు ప్రజాస్వామ్య ప్రక్రియను ఆపడానికి జరుగుతున్న ప్రయత్నాలను గూర్చి తీవ్రముగా ఆందోళన చెందుతున్నాయి. మాల్దీవ్స్ ప్రజానీకానికి వారి భవిష్యత్తు నిర్ణయించుకొనే స్వేచ్చ వుంది , కొత్త రాష్ట్రపతిని ఎన్నుకోవాలన్న వారి గట్టి కోరిక అంతర్జాతీయ మరియు స్థానిక ఆబ్సర్వర్లు స్వేచ్చగా చక్కగా జరిగినవని భావించిన 88% వోట్లు పోలైన 7 సెప్టెంబర్ 2013 మొదటి రౌండ్ ఎన్నికలు స్పష్టం చేస్తున్నాయి.

మాల్దీవ్స్ ప్రజల ఆశలు మరియు కోరికలు మరియు వారు ఇంతవరకు చూపిన గట్టి ఓర్పు మరియు సహనం మదిలో వుంచుకొని , రాజ్యాంగము నిర్ణయించిన విధముగా నవంబర్ 11 , 2013 న కొత్త రాష్ట్రపతి పదవి స్వీకారం చేయటానికి ఖచ్చితమైన తేదీలతో ఎన్నికల ప్రక్రియ మరల మొదలుపెట్టడం తక్షణావసరం.

మాల్దీవ్స్ ప్రజలకు కొరకు ఈ బాధ్యతను ఎన్నికల ప్రక్రియలో నిర్మాణాత్మక పాత్ర పోషించటం మరియు కొత్త రాష్ట్రపతిని ఆలస్యం లేకుండా ఎన్నికోవడానికి ఎన్నికలు జరపడానికి ఎన్నికల

కమిషనుకు పూర్తి సహకారం అందించటం ద్వారా పూర్తి చేయాలని మాల్దీవ్స్ ప్రభుత్వముకు మరియు అన్నీ సంబంధిత వర్గాలకు భారత్ విజ్ఞప్తి చేస్తుంది  అన్నీ వర్గాల వారు హింసను విడనాడి శాంతి నిలపాలని కూడా భారత్ విజ్ఞప్తి చేస్తుంది.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 19, 2013